# తూర్పు భాగవతం

సత్యభామ విరహవేదన, శ్రీకృష్ణపరమాత్మ సత్యభామను ఎరగనట్లుగానటించుట, సూత్రధారి, వీరిద్దరినీ కలపటం, ఇతివృత్తంగా తీసుకొని ప్రదర్శించే కళ, తూర్పుభాగవతం.

ఈ కథలో సత్యభామ, సూత్రధారి నృత్యంచేస్తూ పాడుతూ ఉంటారు. శ్రీకృష్ణవేషధారి మధ్యలో ఛలోక్తులతో సత్యభామను ఆటపట్టిస్తూ చిన్న చిన్న సమాధానాలు చెపుతూ కూర్చుని ఉంటారు.

శ్రీకృష్ణుని గాథలు ప్రస్తుతించేది భాగవతం. శ్రీ జయదేవులవారు 13వ శతాబ్ధిలో గీతగోవిందాన్ని రచించిన తర్వాత వైష్ణవగాథల ప్రదర్శనకు ఊపుఅందుకొంది బహుశా తెలుగునాటకం కూడా 13వ శతాబ్దిలోనే భాగవత కథల ప్రదర్శనకు నాందికావచ్చు.

తూర్పునాటకంలో సత్యభామ వేషధారికి 27 రకాల ఆభరణాలు ఉండటం ఒక ప్రత్యేకత. 27 ఆభరణాలు అశ్విని మొదలు రేవతి నక్షత్రాలకు ప్రతీకలు. తూర్పుభాగవతంలో ప్రతి పాత్రధారి ప్రవేశదరువుతో రంగస్థలం పైకి వచ్చుట ఒక ప్రత్యేకత.

ఈ కథకు మాత్రుక శ్రీ సిద్ధేంద్రస్వామివారు రచించారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో బాగాపాడేవారికే ఎక్కువ ఆదరణ ఉన్నందున బొబ్బిలి ప్రాంతంలోని శ్రీ వంకాయల బలరామగుప్తాగారు పాటకుయెక్కువ ప్రాధాన్యతనిస్తూ ఆ ప్రాంతంవారి పాటపై ఉన్నమక్కువను దృష్టిలోపెట్టుకొని రచించుటజరిగినది. వీరు తమ శిష్యులచే ఈ కథను బహుళప్రచారంచేయించేవారు. మాతృక శ్రీ సిద్ధేంద్రస్వామి వారి దగుటవల్ల కూచిపూడి నృత్యానికి తూర్పుభాగవతంకి దగ్గరసంబంధముంది. పాటకు ఎక్కువ ప్రాధాన్యత యిచ్చుటవల్ల మిగతా పాత్రల ప్రాధాన్యత తగ్గించి సత్యభామపాత్రకు ఎక్కువ ప్రాధాన్యత యిచ్చుటజరిగింది. తూర్పుభాగవతంలో ఎక్కువగా దేశీరాగాలు వాడబడతాయి. ఈ కథకు వాద్యాలు

మద్దెల -1, హార్మోణి - 1 (శ్రుతి), తాళం -2, (వంతకణుగుణంగా పాడుతారు).

ఈ కథ ఎక్కువగా గ్రామదేవతజాతర్లకి చెప్పించుకుంటారు.